ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 2 | సంచిక: 331 | పేజీలు: 4 | వెల: రూ.3/- | ఆదివారం 9 మార్చి 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


### స్వయం సహాయక సంఘాల సభ్యుల

# వయోపరిమితి పెంపు




**15 నుంచి 65 ఏళ్ల వరకు మహిళలకు అవకాశం**
**ఇందిరాశక్తి సభలో సిఎం రేవంత్ ప్రకటన**

హైదరాబాద్, మార్చి 8 (ప్రభాత ఉదయం): ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు సీఎం రేవంత్‌రెడ్డి గుడ్‌న్యూస్ చెప్పారు. స్వయం సహాయక సంఘాల సభ్యుల వయోపరిమితిని పెంచుతున్నట్లు ప్రకటించారు. 15యేళ్ల నుంచి 65 యేళ్లలోపు మహిళలందరూ స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేరాలన్నారు. తెలంగాణ మహిళల అర్థికాభివృద్దే..రాష్ట్ర ఆర్థికాభివృద్ధి..ఇప్పటికే మహిళా సంఘాల్లో 65లక్షల మంది సభులున్నారు..కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తే వన్ ట్రిలియన్ డాలర్ ఎకానమీ చాలా ఈజీ అన్నారు. మహిళల ఉన్నతికి రాష్ట్రప్రభుత్వం అనేక విధాలుగా కృషి చేస్తుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ప్రతి జిల్లా కేంద్రానికి ఇందిరా మహిళశక్తి భవనాన్ని మంజూరు చేశామన్నారు. 1000మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసేలా సోలార్ ప్లాంట్లను మహిళలకు అప్పగించామన్నారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. మహిళా సంఘాల ఉత్పత్తుల స్టాళ్లను సందర్శించి సభ్యులతో ముచ్చటించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వాహకులను వ్యాపారం ఎలా సాగుతుందంటూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోజుకు రూ. 15000 వరకు వ్యాపారం జరుగుతుందని ఆర్థికంగా నిల తొక్కుకోగలుగు తున్నామని సీఎంకు చెప్పారు. ఈ సందర్భంగా లడ్డూ టేస్ట్ చూశారు రేవంత్. అనంతరం బహిరంగ సభలో మాట్లాడిన రేవంత్ మహిళల ఉన్నతికి రాష్ట్రప్రభుత్వం అనేక విధాలుగా కృషి చేస్తుందన్నారు.

## గృహిణిగా, ఉద్యోగినిగా, ఇద్దరు పిల్లలను డాక్టర్లను చేసిన తల్లిగా, రాజకీయ నాయకురాలిగా రాణించిన మేకల వనితా రెడ్డి


మేకల వనితా రెడ్డి

బుద్వేల్, మార్చి 8 (ప్రభాత ఉదయం): మహిళా శక్తి ముందు ఏ శక్తి నిలవలేదు అని పెద్దలు చెబుతుంటారు.... అలాంటి కోవకు చెందిన మహిళ మేకల వనితా రెడ్డి. ఒక ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతూ తన కుటుంబాన్ని, పిల్లలను ఉన్నత స్థానంలోకి తీసుకురావడానికి ఆమె చేసిన కృషి గొప్పదనే చెప్పవచ్చు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మేకల వనితా రెడ్డి గురించి కొన్ని మాటలు. మేకల వనితా రెడ్డి పట్టుదలగల మహిళా అని చెప్పవచ్చు. తాను అనుకున్న గమ్యాన్ని చేరుకోవడానికి ఎంతటి కష్ట సాధ్యమైన పని అయినను సుసాధ్యం చేసుకుంటూ ఆమె ముందుకు సాగడం లో విజయాన్ని చేరుకుందని భావించవచ్చు. గృహిణిగా, కుటుంబ పోషణలో భర్తకు అండగా నిలుస్తూ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో ఉద్యోగినిగా పనిచేస్తూ అనుకున్న గమ్యాన్ని చేరుకోవడానికి ఆమె చేసిన ప్రయత్నం నేడు అందరికీ ఆదర్శంగా నిలుస్తుంది. తాను జన్మ నిచ్చిన ఇద్దరూ పిల్లలను డాక్టర్లుగా చేయడంలో ఆమె కలను నిజం చేసుకుంది. వారిని ప్రయోజకులనుగా చేసి ఆధ్యాత్మిక జీవితంలో చురుకుగా పాల్గొంటున్న ఆమె భారతీయ జనతా పార్టీలో మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా కూడా పనిచేస్తున్నారు. ఓ మహిళ తన కుటుంబాన్ని ఉన్నత స్థానంలోకి తీసుకువెళ్లడం ఎలా అనే విషయాన్ని ఆమె ద్వారా నేర్చుకోవచ్చని ఆమె పద్దెనిమిది సంవత్సరాల కుటుంబ జీవితాన్ని చూస్తే అర్థమౌతుంది. అందుకే మహిళా దినోత్సవం రోజు ఓ వనిత నీకు వందనం అని వనితారెడ్డి కోసం చెప్పకోక తప్పదనిపిస్తోంది.

# రీజినల్ రింగ్‌రోడ్డుకు త్వరలోనే ముందడుగు



**గడ్కరీతో ఇప్పటికే దీనిపై చర్చించాం**
**రాష్ట్రంలో 10 జాతీయ రహదారులను పూర్తి చేశాం**
**ఆరాంఘర్ నుంచి శంషాబాద్ వరకు సిగ్నల్ ఫ్రీ రోడ్డు**
**త్వరలోనే కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభిస్తారు**
**మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి**

హైదరాబాద్, మార్చి 8 (ప్రభాత ఉదయం): రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) గురించి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో చర్చించామని.. ఫైనాన్స్‌కు సంబంధించిన ట్రైపార్టీ అగ్రిమెంట్ జరగాల్సి ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని గడ్కరీకి విజ్ఞప్తి చేశామన్నారు. ఈ మేరకు భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. 'కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రంలో 10 జాతీయ రహదారులను పూర్తి చేశామన్నారు. పార్లమెంట్ సమావేశాల అనంతరం ఈ 10 జాతీయ రహదారులను ప్రారంభిస్తాం. ప్రారంభోత్సవానికి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వస్తారని తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగంపై గడ్కరీతో చర్చించాం. ఉత్తర భాగం భూ సేకరణకు సంబంధించి 50 శాతం వ్యయాన్ని కేంద్రం భరిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఫ్లైఓవర్ల కింద భూసేకరణ పూర్తి చేయాలి. అలా చేస్తేనే వాటి కింద రోడ్డు వేయడానికి ఆస్కారం ఉంటుంది. ఆరు ప్రాంతాల్లో భూసేకరణ పూర్తికాకపోవడంతో అంబర్‌పేట ఫ్లైవర్ కింది భాగం పూర్తి కాలేదన్నారు. హైదారాబాద్-పుణే మార్గంలో బీహెచ్‌ఈఎల్ వద్ద జాతీయ రహదారి 65 లో ఫ్లైఓవర్ పూర్తి అయ్యింది. ఇక్కడినుంచి సిగ్నల్ ఫ్రీగా వెళ్లొచ్చు. పారిశ్రామిక అవసరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జాతీయ రహదారి 61 (17 కి.మీ), ఎన్‌హెచ్ 65 (22 కి.మీ.) పూర్తి అయ్యింది. జనగాం - దుద్దెడ మార్గంలో భూసేకరణ పూర్తి చేయాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం త్వరగా భూసేకరణ చేసి ఇస్తే.. అంతే త్వరగా రోడ్డు పూర్తి చేస్తాం. ఖమ్మం - విజయవాడ ..మిగతా 2లో



## రాష్ట్రపతి భవన్‌లో వివిధత్ కా అమృత మహోత్సవ్‌లో ప్రదర్శించిన గద్వాల జరీ చీరలు


గద్వాల: మార్చి 8 (ప్రభాత ఉదయం): ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో చేనేత కళాకారుల ఉత్పత్తుల ప్రదర్శనలతో కూడిన వివిధత్ కా అమృత మహోత్సవ కార్యక్రమం రెండ ఎడిషన్ లో భాగంగా సౌత్ ఇండియా ఎగ్జిబిషన్ నందు తెలంగాణ వ్యాప్తంగా 20 మంది చేనేత హస్త కళాకారులు ఈ ప్రదర్శనకు ఎంపికయ్యారు. ఇందులో భాగంగా గద్వాల జరీ చీరల ఉత్పత్తిదారులు అక్కల శాంతారాం, మంత్రి సురేష్, అక్కల శ్రీనివాసులు ఆధ్వర్యంలో గద్వాల చేనేత కార్మికులు తమ నైపుణ్యంతో తయారు చేసిన చేనేత ఉత్పత్తులను ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకు, అలాగే తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మకు, అలాగే ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు స్వయంగా వివరించారు. దక్షిణ భారతదేశ కళలు మరియు సంస్కృతి గురించి తెలుసుకోవాలని, ఇది అందరు చేతివృత్తులవారి మనోధైర్యాన్ని పెంచుతుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ సందర్భంగా తెలియజేశారు. గద్వాల చేనేత కళాకారుల ఉత్పత్తులను చూసి ప్రముఖులంతా ఎంతగానో అభినందించారు.

### రాష్ట్ర ప్రయోజనాల కోసం అంతా

# ఏకం కావాలి

**అఖిలపక్ష భేటీలో డిప్యూటి సిఎం భట్టి పిలుపు**

హైదరాబాద్, మార్చి 8 (ప్రభాత ఉదయం): రాష్ట్ర ప్రయోజనాల కోసం అందరం ఏకం కావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపిలుపునిచ్చారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు రాబట్టడం కోసం ఎంపీలతో ప్రజాభవన్‌లో సమావేశం నిర్వహించారు. పార్లమెంట్‌లో ఏయే అంశాలు లేవనెత్తాలనే విషయాలపై చర్చించి విపులంగా బుక్‌లెట్ తయారు చేసినట్టు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంలో పదేళ్లు భారాస నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, ఏడాదిగా తాము తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్టు చెప్పారు.అయినప్పటికీ మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన సహా అనేక ప్రాజెక్టులకు కేంద్రం సహకారం అందట్లేదన్నారు. రాష్ట్రానికి లబ్ధి చేకూరేలా అవసరమైతే పార్లమెంట్ సమావేశాల్లో అజడెయిన్ మెంట్ మోషన్ ఇచ్చే అవకాశాలను ఎంపీలకు వివరించామని చెప్పారు. సమావేశానికి రాని ఎంపీలకు బుక్‌లెట్ అందిస్తామన్న భట్టి విక్రమార్క.. అవసరమైతే మరోసారి భేటీ నిర్వహించేందుకైనా సిద్ధమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపిలతో పటు, ఎఐఎం ఎంపి అసదుద్దీన్ కూడా పాల్గొన్నారు.




# అఖిలపక్షానికి రెండు పార్టీల డుమ్మా

**రెండు పార్టీలది ఒకటే వైఖరి అని తేలిపోయింది**
**కావాలనే హాజరు కాలేందంటున్న కాంగ్రెస్**
**రెండు పార్టీల తీరును ఎండగట్టేందుకు మరో అవకాశం**

హైదరాబాద్, మార్చి 8 (ప్రభాత ఉదయం): కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాబట్టేందుకు, పార్లమెంటులో వివిధ అంశాలపై ఉమ్మడిగా పోరాడేందుకు ఉద్దేశించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి బీజేపీ, బీఆర్ఎస్ ఎంపీలు దూరంగా ఉండడం రాజకీయ దుమారం రేపుతోంది. ఈ రెండుపార్టీలను ఇరుకున పెట్టేలా సిఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రయత్నం ఫలించింది. అలాగే ఈ రెండు పార్టీలు ఒక్కటే అని ప్రచారం చేసుకునే అవకాశం వచ్చింది. ఈ రెండు పార్టీల మధ్య లోపాయకారి అవగాహన ఉందని మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బయటపడిందని ఇప్పటికే కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఇప్పుడు అఖిలపక్షానికి ఎఐఎం హాజరుకాగా, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు దూరంగా ఉన్నాయి. ముఖ్యంగా మెట్రో విస్తరణ, ..మిగతా 2లో

### వరగంల్ జిల్లాలో

# ఘోర రోడ్డు ప్రమాదం

వరంగల్, మార్చి 8 (ప్రభాత ఉదయం): జిల్లాలో శనివారం ఘోర ప్రమాదం జరిగింది. స్వగ్రామానికి బయలుదేరిన ఓ కుటుంబాన్ని మార్గ మధ్యలోనే మృత్యువు కాటేసింది. ఈ ఘటనలో తండ్రి, కుమార్తె, కుమారుడు మృతి చెందగా, భార్య ప్రాణాలతో బయటపడింది. వివరాల్లో వెళితే.. వరంగల్ జిల్లా నెల్లికుదురు మండలం మేచరాజుపల్లికి చెందిన ప్రవీణ్ కుటుంబంతో సహా హనుమకొండలో ఉంటున్నారు. శనివారం స్వగ్రామానికి వెళ్లేందుకు భార్య, పిల్లలతో కలిసి కారులో బయలుదేరారు. సంగెం మండలం తీగరాజుపల్లి వద్దకు రాగానే ప్రవీణ్‌కు ఛాతీలో నొప్పి వచ్చింది. దీంతో వరంగల్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుందామని వెనుదిరిగారు. యూటర్న్ తీసుకుంటున్న క్రమంలో కారు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న ఎస్ఆర్ఎస్పీ కాల్వలో పడింది. కాల్వలో కొట్టుకుపోతున్న కృష్ణవేణిని స్థానికులు గమనించి రక్షించారు. సాయివర్ధన్ (2) అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రవీణ్ (34), కుమార్తె చైత్రసాయి(4) గల్లంతయ్యారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు కాలువలో నీటి ప్రవాహన్నా తగ్గించి గాలింపు చేపట్టారు.



# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి8(ప్రభాత ఉదయం)అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గద్వాలలోని ఎస్ సి బాలికల హాస్టల్ లో శనివారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గట్టు మాజీ జెడ్పీటిసి బాసు శ్యామల ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళలందరూ పురుషులతో పోటీ పడుతూ అన్నిరంగాలలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి కేక్‌కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఅర్ఎస్ పార్టీ నాయకులు గంజిపేట రాజు, డి.శేఖర్ నాయుడు,తిరుమలేష్,వీరేష్ గౌడ్,ఆకే పోగు రాజు,గంగాధర్,ప్రవీణ్,వెంకటేష్,మన్యం,ఉరుకుందు, కామేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ క్రైమ్‌లో డబ్బులు పోగొట్టుకున్న 10 మంది బాధితులకు రీఫండ్ ఆర్డర్ కాపీలు అందజేత

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి8(ప్రభాత ఉదయం)సైబర్ క్రైమ్ కు గురై డబ్బులు పోగొట్టుకున్న బాధితులకు జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ పి. సత్తయ్య , ఇనస్పెక్టర్ జి. రాజు శనివారం గద్వాల జిల్లా డిఎల్ఎస్ఎ కోర్టు ద్వారా రూ.1,05,558 లకు సంబంధించిన రిఫండ్ ఆర్డర్స్ వారికి అందజేశారు. ఐజ పోలీస్ స్టేషన్ పరిధిలో -3, ధరూర్ -2, శాంతినగర్ -1, రాజోలి -1, అలంపూర్ -1, మల్దకల్ -1,గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో - 1 సైబర్ నేరాలకు గురైన బాధితులు వెంటనే 1930 కు లేదా సంబంధిత లోకల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయ్యడం ద్వారా ఆయా పోలీస్ స్టేషన్ లలో ఉన్నా సైబర్ వారియర్స్, జిల్లా సైబర్ క్రైమ్ బ్యూరో వారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బాదితుల డబ్బును సంబంధిత బ్యాంక్ అకౌంట్ లలో అమౌంట్ ను ఫ్రీజ్ చేయడం జరిగిందని డీఎస్పీ పి సత్తయ్య తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల గురైతే వెంటనే హెల్ప్ లైన్ నెంబర్ 1930 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ లో 24 గంటల లోపు ఫిర్యాదు చేస్తే పోగొట్టుకున్న అమౌంట్ తిరిగి పొందేందుకు కృషి చేయ్యడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ రూరల్ ఎస్సై శ్రీకాంత్, మల్దకల్ ఎస్సై నందీకర్, అయిజ ఎస్సై శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాష్ గౌడ్‌ను కలిసిన కోత్వాల్ గూడ కాంగ్రెస్ నాయకులు



శంషాబాద్, మార్చి 8(ప్రభాత ఉదయం) మున్సిపాలిటీ పరిధిలోని కొత్వాల్ గూడ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో శనివారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిశారు. 16వ వార్డు అధ్యక్షులు నీరటి నర్సింహ,మాజీ సర్పంచ్ గుర్రంపల్లి ప్రసన్న లింగం యాదవ్, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కొత్వాల్ గూడ లో పార్టీ బలోపేతం కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతు కలిసికట్టుగా అందరూ పార్టీకి పనిచేయాలని పాత కొత్త అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రతి గడపకు చేరేలా పార్టీ నాయకులు కృషి చేయాలని సూచించారు. అనంతరం అధ్యక్షుడు నర్సింహ్మా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమక్షంలో గ్రామానికి చెందిన కొంతమంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిసిన వారిలో నీరటి నర్సింహ్మా, మాజీ సర్పంచ్ ప్రసన్న లింగం యాదవ్, సుందర్, శేఖర్ గుప్తా,గుంటి ప్రవీణ్ కుమార్, సి రాజేష్, పత్తి నర్సింగరావు, గంధం శ్రీశైలం, జి రవీందర్, అల్వాల అంజయ్య, సత్తయ్య, యాదవ్, షాబుద్దీన్, అన్వర్, శివకుమార్, మహిపాల్, ఈశ్వర్ గౌడ్,దుడ్డు సత్తయ్య,రాంచంద్రయ్య,భిక్షాపతి,పవన్, పీటర్, తామస్, డాని, కృష్ణ, దాస్, మహేష్ యాదవ్, పూర్ణచందర్, శ్రీను యాదవ్, దేవదాస్, సుబ్బారెడ్డి, సురేష్, జొన్న, తేజ, శ్రీకాంత్, విజయ్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తున్న పాఠశాల యాజమాన్యం కృషి అభినందనీయం

## శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్



కూకట్‌పల్లి, మార్చి 8 (ప్రభాత ఉదయం)విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తున్న పాఠశాల యాజమాన్యం చేస్తున్న కృషి అభినందనీయమని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శనివారం అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని కృష్ణ వేణి టాలెంట్ స్కూల్లో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి స్థానిక డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, నియోజకవర్గ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు తో కలిసి శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ పాల్గొని పాఠశాలలో విద్యార్థులు రూపొందించిన పలు నమూనాలను పరిశీలించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజ్ఞానశాస్త్ర ప్రాజెక్ట్ ఫలితాలను నివేదిక, ప్రదర్శన బోర్డు, నమూనాల రూపంలో ప్రదర్శించే ఒక పోటీతత్వాన్ని ప్రదర్శిస్తుందని, ఇలాంటి ప్రదర్శన విద్యార్థులు సంవత్సరమంతా చేసిన పనిని ప్రదర్శించడానికి అవకాశం కల్పించే ఒక వేదికగా నిలుస్తుందని, ఇది విద్యార్థులలో ప్రేరణ, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రగతిని తెలుసుకునే పరిపుష్టిగా ఉంటుందని అన్నారు. విద్యార్థులు తాము చేసిన పనిని ఇతరులతో పంచుకోవడం వల్ల ఆ భావనలపై అవగాహన పెరుగుతుందని, అనేక నమూనాల ప్రదర్శనను చూచిన విద్యార్థులకు తాముకూడ ఇలాంటి ప్రదర్శనలో భాగస్వాములు కావాలన్న భావన కలుగుతుందని, సందర్శించిన వారికి విజ్ఞానశాస్త్రం ఏమిచేయగలదో అర్థమవుతుందని అన్నారు. విజ్ఞానశాస్త్ర ప్రదర్శనలు గ్రేడ్ పాఠశాలల, ఉన్నత పాఠశాలల లోని విద్యార్థులు విజ్ఞాన, లేదా సాంకేతిక కార్యకలాపాలలో పాల్గొనేలా చేస్తాయని, అనేక నమూనాల ప్రదర్శనను చూసిన విద్యార్థులకు తాముకూడ ఇలాంటి ప్రదర్శనలో భాగస్వాములు కావాలన్న భావన కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సందీప్ ముదిరాజ్, శివ, రెహ్మాన్, సౌందర్య రాజన్, పాఠశాల అధ్యాపకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

**మహిళా దినోత్సవ సందర్భంగా**
**కోటి మంది మహిళలకు లబ్ధి చెందే పథకాలు**
**నేడు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం**
**మహిళలు అనుకుంటే సాధించనిది ఏదీ లేదు**
**మహిళలను గౌరవించాలన్న సదుద్దేశంతో ఉచితంగా చీరల పంపిణీ**
**మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు**
**కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి**



కూకట్‌పల్లి, మార్చి 8 (ప్రభాత ఉదయం)తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ఎస్ఎస్ఆర్ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని మహిళలను కోటీశ్వరులు చేయాలన్న సదుద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సంక్షేమ పథకాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు మేలు చేయాలన్న ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, మహిళల పేరున ఇందిరమ్మ ఇల్లు, 200 యూనిట్ల కరెంట్ ఫ్రీ, 500 రూపాయలకే గ్యాస్ లాంటి పథకాలు అమలు చేస్తున్నారన్నారు. మహిళల హక్కుల కోసం 1908 సంవత్సరం మార్చి 8వ తేదీన అమెరికా దేశంలో మహిళలు తమకు ఉద్యోగాలలో సమాన అవకాశాలు, వేతనలు కావాలనీ డిమాండ్ చేస్తూ చేపట్టిన భారీ నిరసన ఉద్యమం చేపట్టారు. ఈ చారిత్రక నేపథ్యాన్ని పురస్కరించు కొని ప్రతి సంవత్సరం యావత్ ప్రపంచం మార్చి 8 తేదీని అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకుంటున్నారు. సమాన అవకాశాలు, స్వేచ్ఛ అందించగలిగితే మహిళలు పురుషులకు మిన్నగా అన్ని రంగాల్లోనూ రాణిస్తారు. అకాశంలో సగమైన మహిళ ఆత్మగౌరవం కోసం, అభ్యున్నతి కోసం ప్రతీ ఒక్కరు పని చేయడమే నిజమైన నాగరికతగా భావించాలని స్పష్టం చేశారు. గృహిణిగా, శ్రమజీవిగా, ఉద్యోగిగా, ప్రజాప్రతినిధిగా, అన్ని రంగాల్లోనూ ప్రతిభావంతంగా పని చేస్తున్నా ఆమెకు తగిన గుర్తింపు రావడం లేదు. ఇప్పటికీ సమాన పనికి సమాన వేతనం దక్కడం లేదు. ప్రజాప్రతినిధులుగా స్థానం సంపాదించినా భర్తల చేతిలో కీలుబొమ్మలుగానే ఉన్నారు. మహిళల సమానత్వం ప్రచార ఆర్భాటాలకే తప్ప ఆచరణలో కానరావడం లేదు. నేటికీ మహిళగానూ, శ్రామిక మహిళగానూ, పౌరురాలిగానూ దోపిడీకి గురౌతూనే ఉంది. ఇన్ని సమస్యలున్నా కొందరు విజయం వైపు దూసుకెళ్తూ దేశానికి గర్వకారణంగా నిలుస్తున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి సంజీవరావు, తూము మనోజ్ కుమార్, తూము వినయ్ కుమార్ ఓబీసీ సెల్ చైర్మన్, అక్బర్ బాయ్, మస్తాన్ రెడ్డి, సీనియర్ మహిళా నాయకురాలు రేష్మ, స్వరూప గౌడ్, స్వరూప ముదిరాజ్, కొమ్మ బాబురావు, రాజు ముదిరాజ్, రామకృష్ణారెడ్డి, ఇది నాయుడు, శ్రీకాంత్ గుప్తా, భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# రీజినల్ రింగ్‌రోడ్డుకు త్వరలోనే ముందడుగు

మొదటి పేజీ తరువాయి...

మధ్య వెంకటాయపల్లి నుంచి బ్రాహ్మణపల్లి వరకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని కేంద్రమంత్రి అన్నారు. ఆర్ఆర్ఆర్ అంచనా వ్యయం రూ.18,772 కోట్లు అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.. రూ.300 కోట్లతో ఆరాంఘర్ నుంచి శంషాబాద్ వరకు ఆరు లేన్ల నేషనల్ హైవే పూర్తి చేసామని వెల్లడించారు.. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వెళ్లేవారికి సిగ్నల్ ఫ్రీ రోడ్ అవుతుందన్నారు.. పార్లమెంట్ సమావేశాల తర్వాత నితిన్ గడ్కరీ పనులు ప్రారంభిస్తారని తెలిపారు. కాంగ్రెస్ గురుంచి తాను మాట్లాడ దాల్చుకోలేదన్నారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో వాళ్ళ కన్నా మాకు ఎక్కువ బాధ్యత ఉందని స్పష్టం చేశారు. అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని.. వాళ్ళు చెప్పినవి మమ్మల్ని చేయమంటే ఎలా? అని ప్రశ్నించారు. తాము చెప్పినవి చేస్తామని.. 7.50 లక్షల కోట్ల రూపాయల అప్పు ఉన్నది అని అప్పుడు మాట్లాడి ఇప్పుడు మూడున్నర లక్ష కొట్లే ఉన్నాయని అనుకున్నా అని రేవంత్ రెడ్డి అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు. 'నిన్న డిల్లీలో రేవంత్ రెడ్డి మాటలను చూస్తే.. ఇచ్చిన హామీల విషయంలో చేతులు ఎత్తేశారు? వాళ్ళు రాజకీయాలు మాట్లాడుతున్నారు? వాళ్ళకి ప్రజలు జవాబు చెబుతారు? తెలంగాణలో, దక్షిణాది లో ఒక్క పార్లమెంట్ సీట్ తగ్గదు.. జనాభా తగ్గిన సీట్లు తగ్గవు? స్టాలిన్, రేవంత్ లవి బోగస్ మాటలు.. తమిళం గురుంచి స్టాలిన్ చేసింది ఏమీ లేదు. ఎవరినైనా హింది నేర్చుకోవాలని ఒత్తిడి చేశామా? మాతృ భాషలోనే అప్పర్ ప్రైమరీ వరకు బోధన ఉండాలని మేము కోరుకుంటున్నామని బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ ప్రయోజనాల గురించి కాంగ్రెస్ పార్టీ మాకు చెప్పాల్సిన అవసరం లేదు. కాంగ్రెస్ పార్టీ రాజకీయ స్వలాభం కోసం అనవసర ఆరోపణలు చేస్తోంది. తెలంగాణలో ఓట్లు, జనాభా తగ్గినా.. ఒక్క పార్లమెంట్ సీటు తగ్గదు. తమిళనాడు సీఎం స్టాలిన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసంబద్ధంగా మాట్లాడుతున్నారు. హిందీ భాషను ఎవరిపై బలవంతంగా రుద్దడం లేదు. తప్పుడు ప్రచారాలతో దేశానికి, ప్రజలకు ద్రోహం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి రాక ముందు లిఖితపూర్వకంగా అనేక హామీలు ఇచ్చారు. ఇచ్చిన హామీలకు అతీగతీ లేదు. అధికారంలోకి వచ్చాక కొత్త ప్రాజెక్టులు ముందు వేసుకున్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేస్తున్నారు. కోచ్ ఫ్యాక్టరీ బడ్జెట్ అనుకున్న దానికంటే ఎక్కువ అయ్యింది. కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం వేగంగా జరుగుతోంది. వచ్చే సంవత్సరం నుంచి ఉత్పత్తి ప్రారంభమవుతుంది. కాంగ్రెస్ మంత్రులు వరంగల్ వెళ్లి చూసి రావాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.







# మహిళల అభివృద్ధితోనే సమాజాభివృద్ధి

## మాజీ సర్పంచ్ చుక్క చిన్న ఆశిరెడ్డి

అమరచింత, మార్చి 8(ప్రభాత ఉదయం) మహిళలు అభివృద్ధి చెందినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని అమరచింత మండలం ఈర్లదిన్నె గ్రామ మాజీ సర్పంచ్ చుక్క చిన్న ఆసి రెడ్డి అన్నారు. శనివారం ప్రపంచ మహిళ దినోత్సవం సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మహిళల చేత కేక్ కట్ చేయించి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న ఆశిరెడ్డి మాట్లాడుతూ... నేటి పోటీ ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని దీంతో ఆ కుటుంబం ఆర్థిక పురోభివృద్ధి సాధించి గ్రామం జిల్లా రాష్ట్రం దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు మరింత ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చుక్క వెంకట్ రెడ్డి, మహిళ సంఘాల ప్రతినిధి మేకల రామ లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒక్కటే

**రాష్ట్ర అభివృద్ధికి అడ్డుకోవడానికి కుట్ర పన్నుతున్నాయి**
**కేసీఆర్ బిజెపిలో కలిసిపోవడం ఖాయం, అధికారం అనేది నీకు కల్ల**
**కేంద్ర ప్రభుత్వ పథకాలను అడ్డుకున్నా కిషన్ రెడ్డి, బయపడ్డాడు కాబట్టే**
**అఖిలపక్ష సమావేశానికి దుమ్మా కొట్టాడు:**
**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**



కూకట్‌పల్లి, మార్చి 8 (ప్రభాత ఉదయం) బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒక్కటే రాష్ట్ర అభివృద్ధికి అడ్డుకోవడానికి కుట్ర పన్నుతున్నాయని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. శనివారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రజా ప్రభుత్వం పై బిజెపి బీఆర్ఎస్ కేసీఆర్, హరీష్ రావు మాట్లాడుతున్న వ్యాఖ్యలపై టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ప్రజామిత్తారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పకుండా అమలు చేస్తున్నారు. ఒక్క సంవత్సరంలోనే 56 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదే అన్నారు. రానున్న మరో ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. బీసీలకు 42 శాతం చట్టబద్ధత కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి కృషిచేస్తుంది. ప్రజలను గౌరవించే పార్టీ కాంగ్రెస్ మాత్రమే. బీఆర్ఎస్ బిజెపికి లొంగిపోయిందని, భవిషత్తు లో కూడా తెలంగాణలో కాంగ్రెస్ దే రాజకీయం. పార్టీ క్యాడర్లో ఆత్మస్థైర్యం నింపడానికి వీక్ స్టేట్మెంట్లు చేస్తుండు కేసీఆర్. ప్రతిపక్ష నాయకుడిగా మీ పాత్ర లేదు. కాంగ్రెస్ పార్టీ చట్టాలను, న్యాయాలను గౌరవిస్తుంది. రేవంత్ రెడ్డి ని ఎదుర్కోవడానికి బీఆర్ఎస్ మల్లగుల్లాలు పడుతుందన్నారు. పార్టీ క్యాడర్లో ఆత్మస్థైర్యం నింపడానికి వీక్ స్టేట్మెంట్లు చేస్తుండు కేసీఆర్. ప్రతిపక్ష నాయకుడిగా మీ పాత్ర లేదు. కాంగ్రెస్ పార్టీ చట్టాలను, న్యాయాలను గౌరవిస్తుందన్నారు. బీఆర్ఎస్ ను తెలంగాణ ప్రజలు పట్టించుకోరు, నాలుగేళ్ల తర్వాత కూడా కేసీఆర్ బయటకి వచ్చే పరిస్థితి లేదు, కేసీఆర్ కుటుంబంలోని నలుగురు వాళ్ళ కోసం మాత్రమే పోరాడుతున్నారు. బీఆర్ఎస్ కు తెలంగాణ లో భవిషత్తు ఉంటదనుకోవడం భ్రమ. బిజెపి బీఆర్ఎస్ వేరు అంటే ఎవరు నమ్మరు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒక్కటే వేరువేరుగా చూడటం లేదు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం తర్వాత బీజేపీ నేతల మాటలు హాస్యాస్పదం. బీజేపీ ఓట్ల కోసం ఎన్నికల కోసం పోరాడుతోంది. ప్రజల కోసం బీజేపీ ఎప్పుడు పోరాటం చేయదన్నారు. ఉప ఎన్నికలు వస్తే సత్తా చటుతాం అనే బీఆర్ఎస్ మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో ఒక్క చోట కూడా ఎందుకు పోటీ చేయలేదు అంటే బీజేపీ, బీఆర్ఎస్ రహస్య ఒప్పందం సూచికగా దీన్ని చూడాలన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పై పోరాటం చేసి బీజేపీ కి ఓట్లు వేయించింది. కేసీఆర్ బిజెపి లో వాలిపోవడం ఖాయం మళ్ళీ గెలిచేదే లేదు. రేవంత్ రెడ్డి ని ఎదుర్కోవడం కేసీఆర్ వలన కాదన్నారు. బీజేపీ తో రాజకీయ ఒప్పందమే మిమ్ముల్ని ముంచింది భవిషత్తులో ముంచబోతుంది అన్నారు. మీ వల్ల రాష్ట్రానికి రూపాయి ఉపయోగం లేదు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఇద్దరు పనికిరాని మంత్రులు, దిగజారుడు రాజకీయాలు చేస్తున్న మిమ్ముల్ని ఎవ్వరూ నమ్మరు, కేసీఆర్ ను మైమరిపించేలా కిషన్ రెడ్డి మాట్లాడుతున్నాడు, బండి సంజయ్ కేంద్ర మంత్రి నా లేక మూర[illegible]పు మనిషా అర్థం కావట్లేదని, ముస్లిం ల మీద విషం చిమ్మితే హిందుత్వం బలపడుతదని బండి సంజయ్ అనుకుంటుండు, తెలంగాణ ప్రజల్ని వంచించిన మిమ్ముల్ని అక్కున చేర్చుకుంటారనేది కల్ల. భవిష్యత్ లో కాంగ్రెస్ సిద్ధాంతపరమైన పోటీ చేసి బీజేపీ నీ భూస్థాపితం చేయడం ఖాయమని అన్నారు. బీజేపీ అంటే భారతీయ జగడాల పార్టీగా మారిందని, మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి తెలంగాణ కు ఇచ్చిందేంటీ? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఏం చేసిందో చర్చకు సిద్ధం, ఈ విషయాలపై ఎక్కడికైనా బహిరంగ చర్చకి సిద్ధం, బిజెపి నాయకులు సిద్ధమా, కేంద్ర మంత్రులకు చేతనైతే రాష్ట్రానికి నిధులు తీసుకురండి, అంతే కానీ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కి అడ్డుపడకండి.



# మహిళలు అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి సాధించినట్లే: దీప మల్లేష్

శంషాబాద్, మార్చ్ 8( ప్రభాత ఉదయం) మహిళలు అభివృద్ధి సాధిస్తే దేశం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించినట్లేదని శంషాబాద్ స్నేహ మహిళా సంఘం అధ్యక్షురాలు దీపా మల్లేష్ అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం స్నేహ మహిళ బ్యాంకు ఆవరణలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వాణిజ్య వ్యాపార రంగాల్లో మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తున్నారని వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి మహిళలు. మహిళలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉన్నదని సూచించారు. మహిళలు లేకుంటే సృష్టి లేదని మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఉన్నదని దానిని అందరూ గుర్తించి ముందుకు సాగాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా బ్యాంక్ సెక్రటరీ సునీత ఏపిఎం అహల్య సీసీ జయలక్ష్మి. సభ్యులు నాగమణి.హైమావతి. అనసూయ.దశావతి. మంగమ్మ. రంగ పద్మ. అరుంధరాణి.వరలష్మి జ్యోతి. మాధవి.సభిత. బాలమణి.అరుణ తదితరులు పాల్గొన్నారు.

# అఖిలపక్షానికి రెండు పార్టీల డుమ్మా

మొదటి పేజీ తరువాయి...

మూసీ ప్రక్షాళన, ఆర్ఆర్ఆర్‌కు నిధులు, ఫ్యూచర్ సిటీకి కేంద్రం నుంచి నిధులు రాబట్టేందుకు పార్లమెంటులో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన శనివారం ప్రజాభవన్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రావాలని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కి భట్టి విక్రమార్క స్వయంగా ఫోన్ చేసి ఆహ్వానించారు. బీఆర్ఎస్ రాజ్యసభ్య సభ్యులకు కూడా ఆహ్వానం పంపారు. వీరితోపాటు ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్‌ను సైతం ఆహ్వానించారు. ఉదయం ఈ మేరకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఒక నోట్ విడుదల చేశారు. తాము సమావేశానికి రాలేమని, మహిళా దినోత్సవం కార్యక్రమాల్లో బిజీగా ఉన్నామని పేర్కొన్నారు. ముందుగా చెబితే ప్లాన్ చేసుకునేవారమని అన్నారు. బీజేపీ తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. పదేండ్లలో పది లక్షల కోట్ల రూపాయలను తెలంగాణ అభివృద్ధి కోసం ఖర్చు చేసిందని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తామని ప్రకటించారు. మరో వైపు బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు కూడా ఈ సమావేశానికి దూరంగా ఉన్నారు. ప్రస్తుతం కేఆర్ సురేశ్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, పార్థసారథి రెడ్డి, దామోదర్ రావు బీఆర్ఎస్ తరఫున రాజ్యసభ సభ్యులుగా కొనసాగుతున్నారు. వీళ్లు నలుగురు కూడా సమావేశానికి హాజరు కాలేదు. పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయం మేరకే సమావేశానికి దూరంగా ఉన్నట్టు చెబుతున్నారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ నుంచి గెలుపొందిన లోక్ సభ సభ్యులు, రాజ్యసభ ఎంపీలు సమావేశానికి హాజరయ్యారు. వీరితో పాటు ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ వచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని, కేంద్ర మంత్రులను పలుమార్లు కలిసి విజ్ఞాపన పత్రాలు సమర్పించారు. ముఖ్యంగా మూసీ నది ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు, ఫ్యూచర్ సిటీతో పాలు ఐటీఐఆర్, ఐఐఎం, బయ్యారం ఉక్కు పరిశ్రమ తదితర అంశాలను ప్రస్తావించారు. వినతి పత్రాలు తీసుకుంటున్న కేంద్ర ప్రభుత్వం నిధుల మంజూరు విషయాన్ని అటకెక్కించింది. దీంతో కేంద్ర మంత్రులు ఇద్దరున్నా నిధులు తేవడం లేదంటూ సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు చేశారు. మెట్రో విస్తరణకు, మూసీ ప్రక్షాళను కిషన్ రెడ్డే అడ్డుపడుతున్నారంటూ ఫైర్ అయ్యారు. మూసీ ప్రక్షాళన చేస్తే మొదటి తట్ట తానే మోస్తానని, తాను అడ్డుపడటం లేదని కిషన్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. ఆర్ఆర్ఆర్ అలైన్ మెంట్ మార్చుకుంటే బాగుండేదనే అభిప్రాయం వ్యక్తం కూడా చేశారు. మెట్రోకు తాను అడ్డుకాదని క్లారిటీ ఇచ్చారు. సమావేశానికి హాజరైతే ఇటు బీజేపీ, అటు బీఆర్ఎస్ తమ పార్టీ స్టాండ్‌ను కచ్చితంగా చెప్పాల్సి ఉంటుంది. అందుకే ఈ రెండు పార్టీల నేతలు హాజరు కాలేదని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. అయితే ది కాంగ్రెస్ విమర్శలకు పదను పెట్టేలా ఉంటుందని కూడా అంటున్నారు.

# నన్ను ప్రపంచానికి పరిచయం చేసిన మా అమ్మకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు



తన నివాసంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్



మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ....



సీ ఐ టీ యు ఆధ్వర్యంలో...

## ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ రాజేంద్రనగర్ సర్కిల్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

బుద్వేల్, మార్చి8(ప్రభాత ఉదయం): నన్ను ఈ ప్రపంచానికి పరిచయం చేసిన మా అమ్మ లక్ష్మమ్మ కు ప్రేమతో మహిళా దినోత్సవ శుభాకాంక్షలు అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ మరణిం చిన తన అమ్మ లక్ష్మమ్మ ను గుర్తు చేసుకున్నారు. శనివారం మైలార్దేవుపల్లి లోని తన నివాసం లో రాజేంద్రనగర్ సర్కిల్ కు చెందిన మహిళలతో కలసి అంతర్జాతీయ మహిళా దినోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ, నియోజకవర్గంలో ఉన్న మహిళలందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సృష్టికి మూలం స్త్రీ అని, అమ్మగా, ఆలిగా, సోదరిగా, స్నేహితురాలిగా ఇలా ఎన్నో బాధ్యతలు నిర్వహిస్తు అన్ని రంగాలలో రాణిస్తు తన వంతు పాత్రను పోషిస్తున్న మహిళా మహరాణులకు శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు. ఈ సందర్భంగా మహిళా నాయకులను సన్మానించి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మహిళా నాయకురాళ్లు ఎం.యాదమ్మ యాదవ్, శరణమ్మ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ ఆధ్వర్యంలో....

### మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో....

మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎ.సదాలక్ష్మీ ఆధ్వర్యంలో పీడీపీ సమీపంలోని ఫిష్ బిల్డిం గ్ సమీపంలో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం మహిళా విభాగం బీ బ్లాక్ అధ్యక్షురాలు రమాదేవి, రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షురాలు దుంబాల ఝాన్సీరెడ్డి, యువజన కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొండకళ్ల నాగేందర్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి విగ్నేష్ కట్కూరి, చందు యాదవ్. కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

### సీఐటీయు ఆధ్వర్యంలో...

సీఐటీయు కాటేదాన్ క్లస్టర్ ఆధ్వర్యంలో కాటేదాన్లో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ మహిళా దినోత్సవ స్ఫూర్తి తో శ్రామిక మహిళల హక్కుల కోసం ఉద్యమిద్దాం అంటు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సీఐటీయు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం.చంద్రమోహన్, ఉపాధ్యక్షులు జే.రుద్రకుమార్, సహాయ కార్యదర్శి ఎస్.రామ్మోహన్, మహిళా నాయకురాళ్లు ఎస్.క్రిష్ణకుమారి రామ్మోహన్, పార్వతి, యాదమ్మ, అనిత, సుజాత, అనసూయ, కుసుమ, కేతమ్మ, బి.హైమావతి, లావణ్య, అనసూయ, సువార్త. ఈశ్వరి, అనిత సీఐటీయు నాయకులు ఎన్.జంగయ్య, మల్లేశ్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

### బీజేపీ అత్తాపూర్ డివిజన్ ఆధ్వర్యంలో....

బీజేపీ అత్తాపూర్ డివిజన్ అధ్యక్షుడు సులిగె వెంకటేశ్ ఆధ్వర్యంలో డివిజన్ కు చెందిన మహిళా మోర్చా నాయకురాళ్లను సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం.కొమురయ్య పాల్గొన్నారు. కార్యక్రమంలో మహిళా నాయకురాళ్లు ఉమా అలాలే, అమృత, అనురాధ, సరితారెడ్డి, క్రిష్ణవేణి, గాయత్రి, స్వ ప్నారెడ్డి, ఉమా, అర్చన, సీమ, నాయకులు కాడెం సుదాకర్, రాచూరి రాజశేఖర్, షాబాద విజయ్ కుమార్ , ఎస్.జయానంద్ రెడ్డి, రావుల జగన్, రాజు పహిల్వాన్, వెంకట్రెడ్డి, శశికాంత్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్

# దారిదోపిడికి పాల్పడిన నిందితుల అరెస్ట్

## రూ.20 లక్షల నగదుతో రాజస్థాన్ పారిపోయిన నిందితులను నాలుగు రోజులలోనే అరెస్ట్ చేసిన పోలీసులు

## రూ.18లక్షలతో పాటు దోపిడికి ఉపయోగించిన కారు సీజ్

బుద్వేల్, మార్చి8(ప్రభాత ఉదయం): దారి దోపిడికి పాల్పడి రాజస్థాన్‌కు పారిపోతున్న నిందితుల్లో ఇద్దరిని రాజేంద్రనగర్ జోన్ బృందం పోలీసులు వెంబడించి వారి కంటే ముందే విమానంలో వెళ్లి రాజస్థాన్ లో అరెస్ట్ చేశారు. మరొకరిని కాటేదాన్ లో అరెస్ట్ చేశారు. ఇంకొకరు తప్పించుకున్నారు. అరెస్ట్ చేసిన నిందితుల నుంచి రూ.18లక్షల రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. మూడు మొబైల్ ఫోన్లు, మహింద్రా ఎక్స్ యూవీ ఆర్ జె 23సీఎఫ్ 7098 నెంబరు కారును సీజ్ చేశారు. రాజేంద్రనగర్ డీసీపీ కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ చింతమనేని శ్రీనివాస్ వివరాలను వెల్లడించారు. ఈ నెల 4వ తేదీన మధ్యాహ్నం 2.30 గంటలకు జితేందర్ బజాజ్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై రూ. 20లక్షలు తీసుకుని రాఘవేంద్రకాలనీ నుంచి కాటేదాన్ లోని ఎస్ఆర్ఎం ప్రొడక్ట్ ప్లాస్టిక్ కంపెనీ కి వెళుతున్నాడు. కాలనీలోని బాహార్ రతీ ఇంటి వద్దకు రాగానే వెనుకాల నుంచి నల్లని మహేంద్ర కారులో వచ్చిన వ్యక్తులు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టారు. జితేందర్ బజాజ్ క్రింద పడిపోగానే కారులో నుంచి దిగిన వ్యక్తులు అతని వద్ద ఉన్న రూ.20లక్షలను తీసుకుని పారి పోయారు. అదే రోజు సాయంత్రం 4గంటలకు జితేందర్ బజాజ్ దారిదోపిడి జరిగిన విషయాన్ని మైలార్దేవుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. విషయం తెలుసుకున్న రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ తో పాటు ఏసీపీ తుల శ్రీనివాస్, మైలార్దేవుపల్లి ఇన్స్పెక్టర్ నరేందర్, డీసీపీ క్రైమ్స్ తదితరులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

విశ్వసనీయ సమాచారం మేరకు దారిదోపిడి కి పాల్పడి కారులో వెళుతున్న వారు అదిలాబాద్ వైపు నుంచి మహారాష్ట్ర వెళ్తున్నట్లు గుర్తించారు. వెంటనే నిర్మల్ పోలీసులుకు సమాచారం అందజేసి కారు నెంబర్ తెలిపారు. నిర్మల్ పోలీసులు కారు ను ఆపడానికి ప్రయత్నించగా కారు నడుపుతున్న వారు కారును వెనుకాలకు తిప్పి జాతీయ రహదారి కాకుండ ఇతర మార్గం ద్వారా రాజస్థాన్ ఫతేపూర్ కు వెళ్లిపోయారు. మైలార్దేవుపల్లి పోలీసుల తో పాటు సీసీఎస్, క్రైమ్ పోలీసులు విమానంలో రాజస్థాన్ చేరుకుని నిందులలో ఇద్దరు సచిన్ స్వామి, సీతారం స్వామి లను అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.18 లక్షలను సీజ్ చేశారు. మరొకరైన హేమంత్ ను కాటేదాన్ లో అరెస్ట్ చేశారు. ఈ కేసులో నిందితుడుగా ఉన్న ప్రశాంత్ తప్పించుకున్నాడు.

### దోపిడికి పాల్పడినవారంతా కాటేదాన్ లోని ఎస్ఆర్ఎం ప్రొడక్ట్ ప్లాస్టిక్ కంపెనీ లో పనిచేసిన వారే :

దోపిడికి పాల్పడిన వారిలో సచిన్ స్వామీ రెండు సంవత్సరాల క్రితం కాటేదాన్ లోని ఎస్ఆర్ఎం ప్రొడక్ట్ ప్లాస్టిక్ కంపెనీలో పనిచేసేవాడు. అతని ప్రవర్తన సరిగ్గా లేని కారణంగా యజమాని అయిన సుమిత్ మోడీ అతనిని పనిలో నుంచి తీసివేశాడు. ప్రస్తుతం అదే కంపెనీలో పనిచేస్తున్న హేమంత్ శర్మ రెండు నెలల క్రితం రాజస్తాన్ లోని ఫతేపూర్ కు వెళ్లాడు. సచిన్ స్వామీ తో చోరికి పథకం వేశాడు. పథకంలో భాగంగా సచిన్ స్వామీ స్నేహితుడైన సీతారం స్వామీ, ప్రశాం త్ తో కలసి కారులో వచ్చి ఈ దొంగతనానికి పాల్పడ్డాడు. వీరికి కంపెనీలో పనిచేస్తున్న హేమం త్ శర్మ ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తుండటం వల్ల ఈ దొంగతనం జరిగింది. ఈ కేసును చేదించడానికి కృషి చేసిన మైలార్దేవుపల్లి డీఐ మక్సూద్ ఆలీ, ఎస్ఐ ప్రవీణ్, కానిస్టేబుళ్లు శ్రీకాంత్, రాజారావులను అభినందించి క్యాష్ రివార్డును అందజేశారు. విలేకరుల సమావేశంలో రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ తో పాటు ఏసీపీ తుల శ్రీనివాస్, మైలార్ దేవుపల్లి ఇన్స్పెక్టర్ నరేందర్, డీఐ మక్సూక్అలీ, ఎస్ ఓ టి ఇన్స్ పెక్టర్ రమణారెడ్డి, సీసీఎస్ ఇన్స్ పెక్టర్ ప్రశాంత్ లు పాల్గొన్నారు.



జాతీయ లోక్ అదాలత్‌లో న్యాయ మూర్తులు

## జాతీయ లోక్ అదాలత్ ద్వారా 2,471 కేసుల పరిష్కారం

బుద్వేల్, మార్చి8(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో 2,471 కేసులను పరిష్కరించారు. రాజేంద్రనగర్ మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, 11వ అదనపు న్యాయమూర్తి నీలిమ ఆద్వర్యంలో ఈ జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 12వ అదనపు న్యాయమూర్తి రాజ్ కిరణ్, 13వ అదనపు న్యాయమూర్తి అంకిత్ సర్వ, స్పెషల్ కోర్టు న్యాయమూర్తి రవి కుమార్, ఏపీపీ లు ప్రవీణ్ నాయక్, సంగీత, సుజన, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.వెంకట్ రెడ్డి, కార్యదర్శి శ్రీదర్ రెడ్డి, సుజాత, వరప్రసాద్, సుదర్శన్, సుధాకర్రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో జైతారం ముత్యాలు మృతి



జైతారం ముత్యాలు

బుద్వేల్, మార్చి 8(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ నివాసి, విశ్రాంత ఉద్యోగి జైతారం ముత్యాలు (86) శనివారం అనారోగ్యం తో మృతి చెందారు. ముత్యాలు కు బార్య సుగుణమ్మ కుమారుడు శ్రీనివాస్, కూతురు రాణి లు ఉన్నారు. ముత్యాలు రాజేంద్రనగర్ ఎంపీడీఓ కార్యాలయం లో ఉద్యోగం చేసి రిటైర్డ్ అయ్యారు. అనంతరం రాజేంద్రనగర్ లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బుద్వేల్ బ్రాంచ్ లో పని చేసారు.

### మనసున్న వ్యక్తి ముత్యాలు :

జైతారం ముత్యాలు మనసున్న మంచి వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు. 30 సంవత్సరాల క్రితం యువతను ప్రోత్సహిస్తూ వారి చేత శుక్రవారాల్లో తమ ఇంట్లో భజనలు చేయించి వారికి ప్రోత్సాహాన్ని అందజేసేవారు. ముత్యాలు సమాధి కార్యక్రమాలు ఆదివారం రాజేంద్రనగర్ శ్మశాన వాటిక లో జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.



మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు

## మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

రాజేంద్రనగర్, మార్చి 8(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా ,రాజేంద్రనగర్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు సదా లక్ష్మీ , బ్లాక్ ప్రెసిడెంట్ రమాదేవి , మహిళలు మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. సీనియర్ నాయకులు సదా లక్ష్మీ రమాదేవి , ఝాన్సీ ఉమా రాణి , ఇతర మహిళలకి శాలువాలతో సత్కరించి రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొండకళ్ళ నాగేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి విగ్నేష్ కట్కూరి , ఉపాధ్యక్షులు చందు యాదవ్ , కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

## అక్కా చెల్లెళ్ళకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

బుద్వేల్, మార్చి 8 (ప్రభాత ఉదయం): తమ కుటుంబాలను ఆదర్శంగా తీర్చిదిద్దుకుంటూ ఆయా రంగాలలో పలువురి కి ఆదర్శంగా నిలుస్తూ ముందుకు సాగుతున్నారు ఈ అక్కా చెల్లెలు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వారి గురించి......



శకుంతల



మాధవి



చంద్రకళ

### ఇంటికి పెద్దయినందున అందరి పెళ్ళిళ్ళు దగ్గరుండి జరిపించిన శకుంతల

బూర్గుల శంకరయ్య - లక్ష్మీ ల పెద్ద కుమార్తె అయిన శకుంతల ఇంటికి పెద్దయినందుకు తన తోబుట్టిన ఇద్దరు చెల్లెళ్ళు , ఇద్దరు తమ్ముళ్ల వివాహాలు దగ్గరుండి జరిపించారు. వారి కష్ట సుఖాలలో పాలుపంచుకున్నారు. నేటికీ అన్యోన్యంగా అక్కాచెల్లెళ్లు ముగ్గురు కలిసిమెలిసి ఉంటున్నారు.

### అంగన్వాడీ టీచర్ గా....

ముగ్గురిలో రెండవ మహిళ అయిన చంద్రకళ అంగన్వాడీ టీచర్ గా లక్ష్మీ గూడ వాంబే కాలనీ ప్రజలకు సేవలు అందిస్తున్నారు. కుటుంబాన్ని నడిపిస్తున్న భర్త చెన్నయ్య కు అండగా సహకారాన్ని అందిస్తూ ముందుకు సాగుతున్నారు.

### మూడవ చెల్లిగా మాధవి...

ముగ్గురు అక్క చెల్లెళ్ళ లో మూడవ చెల్లిగా మాధవి వివాహం జరిగిన తర్వాత కూడా పట్టుదలగా చదువుకుని ఎంఏ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పూర్తి చేశారు. రాజేంద్రనగర్ డివిజన్ వార్డు కమిటీ సభ్యురాలుగా స్థానికంగా సేవలు అందించారు. కుటుంబ నిర్వహణలో బాధ్యతగా ముందుకు సాగుతూ పిల్లలను చదివించుకున్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఈ అక్క చెల్లెళ్లకు హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే మరి.



బుద్వేల్ న్యూ గ్రీన్ సిటీ సంక్షేమ సంఘం పాలక వర్గ సభ్యులు

## బుద్వేల్ న్యూ గ్రీన్ సిటీ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడుగా పి.ప్రవీణ్ గౌడ్

బుద్వేల్, మార్చి8(ప్రభాత ఉదయం): బుద్వేల్ న్యూ గ్రీన్ సిటీ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా పి.ప్రవీణ్ గౌడ్ ఎన్నికైనారు. కాలనీ ప్రజలందరి సమక్షంలో నిర్వహించిన ఎన్నికలలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా టి.శివ కుమార్, గుంటి రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా కేతావత్ ప్రకాశ్ నాయక్, కోశాధికారిగా సురేశ కుమార్ నాయర్, ఉప కోశాధికారులుగా ఎర్లపల్లి సతీష్, నరేశ్ యాదవ్, కార్యనిర్వాహక కార్యదర్శిగా హర్షి త్ రెడ్డి , చీఫ్ కో ఆర్డినేటర్ గా శ్రీధర్ గౌడ్, సలహాదారులుగా సి.ప్రభాకర్ గౌడ్, జి.ప్రతాప్ రెడ్డి, షేక్ మహబూబ్, రాంసింగ్, ఎల్.నరేశ్ గౌడ్, సి. అనంద్ గౌడ్ లు నియమితులైనారు. ఈ సందర్బంగా అధ్యక్షులుగా ఎన్నికైన పి.ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ, కమిటీ సభ్యులు, కాలనీ వాసులందరిని కలుపుకువెళ్లి న్యూ గ్రీన్ సిటీని అభివృద్ధి చేస్తానన్నారు. అందరి సహకారం తీసుకుంటానన్నారు.



## పంచభూతాల ప్రత్యక్ష రూపం స్త్రీ !

ఆమె సహనంలో భూమి
అంచులు ఏవో అంతుచిక్కదు

ఆమె ఉధృత జలపాతం
ఆమెను బంధించాలనుకోవడం భ్రమ

ఆమె పవిత్ర నిప్పుకణం
అనుమతి లేకుండా తాకలేవు

ఆమె ప్రేమగుణంలో సమీరం
ఆశ్రయిస్తే ఆత్మీయ స్పర్శ అవుతుంది

ఆమె మహోన్నత ఆకాశం
ఎన్నటికీ ఆమెను అందుకోలేవు

మహిళా దినోత్సవ శుభాకాంక్షలతో
రూప



కొలన్ రంగారెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించిన బీఆర్ఎస్ నేత పి. కార్తీక్ రెడ్డి



కొలన్ రంగారెడ్డి కుమారుడు కొలన్ దరంపాల్ రెడ్డిని పరమార్శిస్తున్న స్నేహితులు



దరంపాల్ రెడ్డితో చిన్న నాటి స్నేహితులు

## హైదర్‌గూడలో కొలన్ రంగారెడ్డి అంత్యక్రియలు

బుద్వేల్, మార్చి 8 (ప్రభాత ఉదయం): హైదర్ గూడ వాస్తవ్యులు బీ ఆర్ ఎస్ నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి సోదరులు కొలన్ రాంగా రెడ్డి (80) అంత్య క్రియలు శనివారం హైదర్ గూడ శ్మశాన వాటికలో జరిగాయి. బందువులు, కుటుంబ సభ్యులు, బస్తీ ప్రజాలు పెద్ద సంఖ్యలో అంత్య క్రియలు లో పాల్గోన్నారు. బీ అర్ ఎస్ నేత పి కార్తీక్ రెడ్డి కొలన్ రంగా రెడ్డి మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కొలన్ రంగారెడ్డి కుమారుడు కొలన్ ధరం పాల్ రెడ్డి తో కలసి చదువుకున్న చిన్న నాటి మిత్రులు కూడా రంగా రెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.




# సమాజ భారాన్ని మోయగలిగే శక్తి మహిళలకు మాత్రమే ఉంది

## సినీ నటుడు రాజేంద్రప్రసాద్

కూకట్‌పల్లి, మార్చి 8 (ప్రభాత ఉదయం) సమాజ భారాన్ని మోయగలిగే శక్తి ఒక మహిళలకు మాత్రమే ఉందని సినీ నటుడు రాజేంద్రప్రసాద్ అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని, కే పి హెచ్ బి డివిజన్ తెదేపా సీనియర్ నాయకులు అట్లూరి దీపక్ ఆధ్వర్యంలో ధర్మారెడ్డి కాలనీ ఫేజ్-1 లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సినీహీరో గద్దె రాజేంద్ర ప్రసాద్, మాజీ కార్పొరేటర్ దండమూడి సామ్రాజ్యం ముఖ్య అతిథులుగా హాజరై పారిశుధ్య కార్మికులకు చీరలను పంపిణీ చేశారు. అనంతరం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వేణు బొల్లేపల్లి, రాజ్ కుమార్, కుమారి సాయి, అట్లూరి ధరణి, చెరుకూరి రవి, కాకర్ల గోపికృష్ణ, మోహిత్ బాల, గౌతమ్ నల్లమోతు తదితరులు పాల్గొన్నారు.




డాక్టర్ అఖిలా రెడ్డి



డాక్టర్ బి. నిర్మల

# వివిధ రంగాలలో రాణిస్తున్న మహిళామణులు

**సామాన్య కుటుంబాల నుంచి సమాజానికి ఉపయోగ పడే వారిగా....**
**ఎంత ఎదిగినా... ఒదిగి అంటూ అందరికి ఆదర్శంగా....**
**మహిళా దినోత్సవం సందర్భంగా వారి గురించి**

బుద్వేల్, మార్చి 8 (ప్రభాత ఉదయం): మార్చ్ 8 అనగానే అంతర్జాతీయ మహిళా దినోత్సవం గుర్తుకు వస్తుంది. ఈ సందర్భంగా మహిళలు ఆయా రంగాలలో రాణిస్తున్న విధానం గురించి ప్రతి ఒక్కరు గుర్తు చేసుకుంటారు . మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలని సూచిస్తుంటారు. అయితే సామాన్య కుటుంబంలో జన్మించి స్వశక్తితో ఉన్నత స్థానాలకు ఎదిగిన వారిని కూడా గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. వారు పది మందికి ఆదర్శమనే చెప్పవచ్చు. అలాంటి వారిలో రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్ గూడ వాస్తవ్యులు, జర్నలిస్ట్ అయిన మేకల దామోదర్ రెడ్డి - వనితా రెడ్డిల కుమార్తె డాక్టర్ అఖిల రెడ్డి ఒకరు కాగా, రాజేంద్రనగర్ వాస్తవ్యులు, దివంగత బి నరసింహ - యాదమ్మల కుమార్తె డాక్టర్ బి నిర్మల లు అని చెప్పవచ్చు వారి గురించి....

**చిన్ననాటి నుంచి చదువులో టాపర్ గా డాక్టర్ అఖిలా రెడ్డి :**

డాక్టర్ అఖిలా రెడ్డి చిన్ననాటి నుంచి చదువులో టాపర్ గా ఉన్నారు. సీబీఎస్సీ పదవ తరగతిలో ఏ 1 గ్రేడ్ మార్కులతో ఉత్తీర్ణురాలైన అఖిలారెడ్డి ఇంటర్మీడియట్ పరీక్షల అనంతరం జరిగిన ఎంసెట్ పరీక్షలలో రాష్ట్రస్థాయిలో 87వ ర్యాంకు పొంది ఉస్మానియా మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ చదివారు. అనంతరం పీజీ సీటు తన ప్రతిభ ద్వారా సాధించి ఉస్మానియా మెడికల్ కళాశాలలో జనరల్ మెడిసిన్ లో ఎండి పూర్తి చేశారు. ప్రస్తుతం జనరల్ మెడిసిన్ లో స్పెషలైజేషన్ చేయడానికి ఆమె అధ్యయనం చేస్తున్నారు. సాధారణ కుటుంబంలో జన్మించి ఎంబీబీఎస్, పీజీ సీట్లను ప్రభుత్వ కళాశాలలోనే పొంది జనరల్ మెడిసిన్ లో ప్రతిభ గల డాక్టర్ గా పేరు తెచ్చుకున్న డాక్టర్ అఖిల రెడ్డి నేటికీ సామాన్యంగానే కనిపిస్తారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలని ఆమెను చూస్తే తెలుస్తుంది. మహిళా దినోత్సవం సందర్భంగా ఆమెకు 'ప్రభాత ఉదయం' సెల్యూట్ చేస్తుంది.

**సామాన్య కుటుంబంలో జన్మించి ప్రిన్సిపల్ సైంటిస్ట్ గా ఎదిగిన డాక్టర్ బి నిర్మల :**

రాజేంద్రనగర్ వాస్థవ్యులు , సెంట్రల్ రీసెర్చ్ ఇన్ డ్రైలాండ్ అగ్రికల్చర్ లో ఉద్యోగం చేస్తూ స్వర్గస్తులైన బి నరసింహ - యాదమ్మ ల కుమార్తె బి నిర్మల సామాన్య కుటుంబంలో జన్మించారు. రాజేంద్రనగర్ లోని స్ప్రింగ్ ఫీల్డ్ హై స్కూల్ లో చదువుకున్న ఆమే ఇంటర్ తర్వాత ఎంసెట్ లో ప్రతిభ కనబరిచి రాజేంద్రనగర్ లోని వ్యవసాయ కలశాల లో బీఎస్సీ అగ్రికల్చర్ కోర్సు చదివారు. అనంతరం ఆమే ఎమ్మెస్సీ అగ్రికల్చరల్ ఎకనామిక్స్ పూర్తి చేసారు. వ్యవసాయ విద్య నభ్యసిస్తున్న సమయం లో డాక్టర్ నిర్మల వ్యవసాయ విశ్విద్యాలయం స్థాయిలో టాపర్ గా నిలచి గోల్డ్ మెడల్ సాధించారు. అనంతరం డాక్టర్ బి నిర్మల రాజేంద్రనగర్ లోని జాతీయ వరి పరిశోధనా సంస్థ లో శాస్త్రవేత్త గా చేరారు. అక్కడ పనిచేస్తున్న సమయంలో డాక్టర్ నిర్మల దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ రైతులకు మేలు చేసే విధంగా భారత వ్యవసాయ పరిశోధనా మండలి (ఐ సీ ఏ ఆర్ ) చేపట్టిన ప్రాజెక్టుకు నాయకత్వం వహించి వేలాది మంది రైతులకు కేంద్ర ప్రభుత్వ పథకాలను అందజేశారు. ప్రస్తుతం ఆమె రాజేంద్రనగర్ లోని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ మేనేజ్మెంట్ (నార్మ్) ప్రిన్సిపల్ సైంటిస్ట్ గా పని చేస్తున్నారు. డాక్టర్ నిర్మల కూడా ఎంత ఎత్తుకు ఎదిగిన నేటికీ సాధారణ జీవితాన్ని జీవిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. డాక్టర్ నిర్మలకు 'ప్రభాత ఉదయం' అభినందనలు తెలియజేస్తుంది.



మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ గిరిజా శెట్కర్

# పేద మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ తరగతులు

బుద్వేల్, మార్చి8(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ వెంకటేశ్వర కాలనీ లో శనివారం హుమానిటీ సేవా ట్రస్టు అద్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీడియాట్రిక్స్, పబ్లిక్ హెల్త్ అడ్వకేట్ డాక్టర్ గిరిజా షెట్కర్, జహీరాబాద్ మాజీ జెడ్పీటీసీ సంగీతా షెట్కర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు పేద మహిళలకు మూడు నెలల పాటు ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. 60మంది మహిళలు ఈ శిక్షణలో పాల్గొనవచ్చున్నారు.

# పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



మహిళలను సన్మానిస్తున్న మాజీ జెడ్పీ చైర్మన్ సరిత



మహిళా దినోత్సవంలో ప్రసంగిస్తున్న సరిత

## మాజీ జెడ్పీ చైర్ పర్సన్ సరిత

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి8(ప్రభాత ఉదయం)ప్రస్తుత పోటీ ప్రపంచంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మాజీ జెడ్పీ చైర్ పర్సన్ సరిత, గద్వాల మాజీ మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్ లు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం రాజీవ్ గాంధీ సర్కిల్ నందు యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆర్.తిరుమలేష్ యూత్ కాంగ్రెస్ సభ్యులతో ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పీ చైర్ పర్సన్ సరిత, మాజీ మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నాగ శిరోమణి, టిపిసిసి రాష్ట్ర నాయకులు గంజిపేట్ శంకర్, ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షుడు నల్లారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణ మున్సిపల్ పారిశుధ్య మహిళా కార్మికులు, మహిళా కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇందిరాగాంధీ విగ్రహాన్నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సన్మాన వేదికపై అతిధులు జ్యోతి ప్రజ్వలన చేసి,కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. నిత్యం ప్రజలకు సేవలు అందిస్తున్న మున్సిపల్ పారిశుధ్య మహిళా కార్మికులను ఘనంగా సత్కరించి చీరలు పంపిణీ చేసి వారి సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తారని,ఆత్మగౌరవంతో హక్కుల కోసం పోరాడుతూ ముందుకు సాగాలని, మహిళలు అన్ని రంగాల్లో పురుషు లతో సమానంగా రాణిస్తున్నప్పటికీ ఇంకా వివక్షకు గురి అవుతూనే ఉన్నారని అన్నారు. మహిళలు మరింత శక్తి వంచన లేకుండా కృషి చేసి దానిని రూపుమాపాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా మాజీ కౌన్సిలర్లు కబీర్ దాస్ అనిత నర్సింహులు, శారద సురేష్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ సుకన్య భీమ్, జిల్లా జనరల్ సెక్రటరీ యేసు, సీనియర్ కాంగ్రెస్ జిల్లా నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, అల్వాల రాజశేఖర్ రెడ్డి, డి.అర్.శ్రీధర్, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, కోటేష్, పటేల్ శ్రీనివాసులు, మాల మహానాడు శ్రీనివాసులు, టిఎన్ఆర్ జగదీష్, పెదొడ్డి రామకృష్ణ, సద్దనోముపల్లి గోపాల్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు నర్సింహులు, సంకటి రాజేష్ కుమార్, జగదీష్, రవి,కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి,ఓబులోనిపల్లి పరుష, ఆంజనేయులు, రంజిత్,మధు తదితరులు ఉన్నారు.

# వ్యక్తిపై దాడి కేసులో ఇద్దరికి రిమాండ్



గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి8(ప్రభాత ఉదయం) భూపంచాయతీ విషయం మనసులో పెట్టుకొని వ్యక్తి పై దాడి చేసినందుకు ఇద్దరిని రిమాండ్ కు తరలించినట్లు ధరూర్ ఎస్ఐ కే. శ్రీహరి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు ఈనెల 6న ధరూర్ మండలం దోర్నాల గ్రామంలో హరిజన నరసింహులు అనే వ్యక్తిని భూకక్షలు మనసులో పెట్టుకొని అదే గ్రామానికి చెందిన వాసు, కృష్ణ అనే ఇద్దరు వ్యక్తులు కట్టెలతో దాడి చేశారు. ఈ దాడిలో నరసింహులు అనే వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయగా దాడి చేసిన వ్యక్తులను శనివారం గద్వాల కోర్టులో హాజరు పరచారు. న్యాయమూర్తి ఆదేశాలమేరకు నిందితులకు మార్చి 21వ తేదీ వరకు రిమాండ్ తరలించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

**బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని భవాని కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా తమ కాలనీలో ఉన్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.**





# ఔషధ సుగంధ పంటలతో రైతులు అధిక లాభాలు పొందవచ్చు: గాదే రాజశేఖర్

శంషాబాద్, మార్చ్ 8( ప్రభాత ఉదయం) సుగంధ ఔషధ పంటలతో రైతులు అధిక దిగుబడులు సాధించి పెద్ద మొత్తంలో లాభాలు నడిచే అవకాశం ఉన్నదని జిల్లా రైతు సమితి సభ్యుడు పెద్ద షాపూర్ మాజీ ఉప సర్పంచ్ గాదె రాజశేఖర్ అన్నారు. కేంద్రీయ ఔషధ సుగంధ మొక్కల సంస్థ పరిశోధన కేంద్రం ( బోడుప్పల్ ) సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ జ్ఞానేశ్ సూచించారు. శంషాబాద్ మండలంలోని గండిగూడ గ్రామంలో జిల్లా రైతు సమన్వయ సంఘం సభ్యులు గాదే రాజశేఖర్ శనివారం ఏర్పాటు చేసిన ఒక్కరోజు అవగాహన శిక్షణ కార్యక్రమంలో డాక్టర్ జ్ఞానేష్ మాట్లాడుతూ... ఔషధ సుగంధ మొక్కలకు మంచి డిమాండ్ ఉన్నదని తెలిపారు. సామాన్య పంటలతో పోలిస్తే ఇందులో అధిక లాభాలు గడించవచ్చని ఆయన సూచించారు. ఔషధ మొక్కల సాగువలన ఎకరానికి లక్ష రూపాయల నుండి రెండు లక్షల రూపాయల వరకు ఆదాయం వచ్చే అవకాశం పుష్కలంగా ఉన్నదని సూచించారు. సదస్సుకు హాజరైన రైతులకు నిమ్మగడ్డి. పామ్ రోజ్. కాశి గడ్డి. తులసి. జేరేనియం తదితర రకాల విత్తనాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఔషధ సుగంధ పండించే రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందించాలని రాజశేఖర్ కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 40% సబ్సిడీపై రైతులకు అండగా నిలుస్తున్నదని తెలంగాణ ప్రభుత్వం కూడా ఆ దిశగా అడుగులు వేయాలని సూచించారు. ఈ పంటలు పండించే రైతులకు మార్కెటింగ్ పరంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాము పూర్తి సహకారాన్ని అందిస్తామని అన్నారు. రైతులు పండించిన పంట నుండి ఆయిల్ తీయడానికి కావలసిన యంత్రాలు కూడా తమ వద్ద ఉన్నాయని వాటిని రైతులు ఎప్పుడైనా ఉపయోగించుకోవచ్చు అని సూచించారు. సుగంధ ఔషధ మొక్కలను పెంచే రైతులకు అవగాహన కల్పించడంతోపాటు వారికి ఎలాంటి సమస్యలు ఉన్న తాము వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తామని రాజశేఖర్ తెలిపారు. ఈ పంటలకు మార్కెటింగ్ పరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ ఐ ఆర్ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ జ్ఞానేష్. టెక్నీషియన్ రంజిత్ కుమార్. వై వి ఎస్ స్వామి. గ్రామ భారతీయ అధ్యక్షుడు విఠలయ్య గౌడ్. రైతులు గాదె రామ్మోహన్. శ్రీనివాస్. గుండ్రాతి కృష్ణ పటేల్. తదితరులు పాల్గొన్నారు.



ఐ ఐ ఎం ఆర్ డైరెక్టర్ డాక్టర్ తారా సత్యవతి

# మహిళలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను కలిపించాలి

మహిళలు ప్రతిభామతులు. అయితే వారిని ఎదగ కుండ అణగద్రొక్కుతుంటారు. అలా కాకుండ వారికి పూర్తి స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను కల్పించాలి. అప్పుడు మల్టిటాస్కను ఇచ్చిన మహిళలు అవలీలగా పూర్తి చేస్తారు. మహిళలను తక్కువ చూపు చూడకూడదు. అమ్మాయి, అబ్బాయి సమానం. అత్తగారింట్లో అమ్మాయిలను ఇంట్లోనే కూర్చో అంటే కుదరదు. ఓపెన్ మైండ్ కావాలి.

అది చిన్నప్పటి నుంచే నేర్పించాలి. అమ్మాయి ఇంట్లో పనిచేస్తాడు. అబ్బాయి బయట పనిచేస్తాడు అనేది సరికాదు. ఇద్దరిని బయటకు పంపించాలి. ప్రాపర్టిస్ రైట్స్ సమానమని అని గుర్తెరగాలి.

పెళ్లయినా భార్య హక్కులు భార్యకే ఉంటాయి. అమ్మాయిలు అన్ని విషయాలలో ధైర్యం గా ముందుకురావాలి. వచ్చిన అవకాశాలను ధైర్యంగా అందిపుచ్చుకోవాలి. ఇంటి దగ్గరే ఉండాలనుకోవడం మంచిది కాదు. ప్రపంచాన్ని చూడాలి. ప్రపంచం గురించి తెలుసుకోవాలి.

మహిళలకు వాహనాలు నడపడం వచ్చి ఉండాలి. ఆర్థికంగా వ్యక్తిగతంగా బాగుండాలి. ఈ రెండుఉంటే మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగే అవకాశం ఉంది. మహిళలు ముందు వెళుతుంటే వెనుక కొందరు సణుగుతు, గొణుగుతు ఉంటారు. ఏవేవో మాట్లాడు తుంటారు. వాటన్నింటిని పట్టించుకోకూడదు. వాటిని తట్టుకుని మనో ధైర్యంతో ముందుకు వెళ్లే వారిగా ఉండాలి. అందుకు తల్లిదండ్రుల సహకారం అవసరం. మహిళలు ఎంత పైకి వెళ్ళిన మన సంస్కృతిని మరువ వద్దు. ఎంత పైకి వెళ్లినా సంస్క్రతి పట్ల చిత్తశుద్ధి కలిగి ఉండాలి. బికినీలు, మాడరన్ డ్రెస్లు వేసుకోవడం మంచిది కాదు. వాటిని ధరించడం వల్ల పాసిటివ్ కన్నా నెగిటివ్ యే ఎక్కువ. నిండు గా డ్రెస్ గాని, చీర గాని ధరిస్తే అందంగా, హుందాతనం గా కనిపిస్తాం. మహిళలలో ఉన్నత స్థానంలో ఉన్న కిరణ్ మోజేందర్, నిర్మల సీతారామన్, సునీత విలియమ్స్ లాంటి వారు ఉన్నారని, అదే సమయంలో నెగిటివ్ షేడ్స్ ఉన్న వారు కూడా ఉన్నారన్నారు. ఎక్కడైన ఒక స్త్రీ పెరిగిన వాతావరణం, పిల్లలను పెంచే విధానంపై తల్లి బాధ్యతాయుతంగా ఉండాలి.

**డాక్టర్ తారా సత్యావతి,**
**డైరెక్టర్, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్,**
**రాజేం ద్రనగర్.**

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608